ఆర్. దమయంతి

# ప్రేమా  దీపాల!

ఏలిరంగు పరుచుకున్న మసక వెలుతురు...

సన్నగా విన్పిస్తోంది వెస్టర్న్ మ్యూజిక్...

అది ఖరీదైన రెస్టారెంట్...

చలికాలం...

రాత్రి పదకొండు దాటు తోందేమో....కస్టమర్స్ అంతగా లేరు...

తియ తియగా....పుల్ల పుల్లగా...రుచిగావుంది జి, న్‌లెట్, మెల్లగా సిప్ చేస్తూ చుట్టూవున్న టేబుల్స్ వంక మాస్తున్నాడు...

ఎందుకైనా మంచిదని ముందుగానే లోపలగా కార్నర్ టేబుల్‌ని ఎన్నుకొన్నాడు..తాను మాట్లాడాలనుకున్న విషయం గురించి.

వోసారి అటూయిటూ కదిలినట్టు కదిలి సర్దుకుని కూర్చుంటూ ఎదురుగావున్న శివరాం వైపు చూసాడు..

తలవొంచుకొని 'లిమ్కా' చప్పరిస్తూ...

'ఐ జస్ట్ కాల్డ్ టు సే ఐ లవ్ యూ' యధాలాపంగా వింటున్నాడు.

రెండుక్షణాల తర్వాత..

"నేను అన్నదాంట్లో తప్పేమన్నా వుందంటావా?" అడిగాడు జోసఫ్.

"లేదు వినటానికి ఎంత అన్‌నాచురల్‌గా వున్నా వాట్ యూ హేవ్ సెడ్ ఈజ్ కరెక్ట్.." చెప్పాడు శివ రాం.

'థాంక్స్' అన్నట్టు చూస్తూ మళ్ళీ చెప్పాడు జోసఫ్.

"నేమా వొక్కరోజులో ఆలోచించి తీసుకున్న నిర్ణయం కాదిది. మనిద్దరిది ఐదేళ్ళ స్నేహం! ఈ ఐదేళ్ళలో నీ భార్య మనస్తత్వం వో ఫ్రెండ్‌గా పూర్తిగా అర్థం చేసుకున్నా, ఐ లైక్ హర్..షి టూ లైక్స్ మి.."

అదోలా మొహం పెట్టాడు శివరాం.

అది కనిపెట్టిన జోసఫ్ చెప్పాడు.

"లైకింగ్‌లో తప్పేమీ లేదు. ఆ లెక్కన నువ్వూ నా వైఫ్ సంధ్యను లైక్ చేయటం లేదూ?"

శివరాం ముఖం వెంటనే వెలిగిపోయింది.

"యస్ ఐ లైక్ హర్ వెరీమచ్" ఆనందంగా చెప్పాడు.

తనలోతానే నవ్వుకున్నాడు. శివరాంలో తన భార్యపై గల రియల్ లైకింగ్‌ను గుర్తించాడు జోసఫ్...

"సర్ అసలు సంగతి" గొంతు సవరించుకుంటూ చెప్పటం మొదలెట్టాడు జోసఫ్..

"నా భార్యకు నాకూ ఏ విషయంలోనూ పడటంలేదు. రుచుల్లోనే కాదు, అభిరుచుల్లోకూడా!...

పొద్దున్నే పళ్ళుతోముకునే టూత్‌పేస్ట్ దగ్గర్నుంచి రాత్రిళ్ళు పడుకునేటప్పుడు కప్పుకొనే బ్లాంకెట్‌వరకూ.. అన్నిట్లోనూ వ్యతిరేకులమే!" జిన్‌లెట్‌లో ఎర్రటి చెర్రీని చూస్తూ చాలా మామూలుగా చెప్పాడు.

"ఔను. నాకూ స్టెల్లా క్కూడా అస్సలు సరిపడదు.. ప్రేమ మైకంలో కన్నూమిన్నూ తెలీకుండా, అటూయిటూ ఆలోచించకుండా పెళ్ళి చేసేసుకున్నా..నా వాళ్ళంతా నాకు దూరమై పోయారు. అయినా లెఖ చేయలేదు..కానీ స్టెల్లా నన్నర్థం చేసుకోలేకపోయింది... నా మనసును చంపేసి నాకు మనశ్శాంతే లేకుండా చేసింది. పెళ్ళయి నాలుగేళ్ళు .... రెండేళ్ళ నుంచి ఆమెతో బలవంతంగా కాపురం చేస్తున్న ఫీలింగ్.." బాధగా చెప్పాడు శివ రాం..

కొన్ని క్షణాలు వారిద్దరి మధ్యా నిశ్శబ్దం.. గట్టిగా నిట్టూర్పు విడుస్తూ అన్నాడు జోసఫ్.

"ఆల్‌రైట్ గతం అంతా మరచిపోదాం. మనం చదువుకున్న సంస్కారవంతులం. హై సొసైటీలో బ్రతుకుతున్న వాళ్ళం. అందరి మామూలు భార్యా భర్తల్లా ఇంట్లో తిట్టుకుంటూ కొట్టుకోవటం, వీధినపడి అరుచుకోవటం చాలా అసహ్యంగా వుంటుంది ఔనా?"

ఔనన్నట్టు తలూపాడు శివరాం.

"కోర్టులకెక్కి డైవర్స్ తీసుకోవటం ప్రెస్టేజ్ భంగంలా భావిస్తున్నా"

"ఖచ్చితంగా నేనూ అలానే అనుకుంటున్నా"

"అందుకే డైవర్స్ లేకుండా మ్యూచ్యువల్ అండర్ స్టాండింగ్‌తో మనం ఈ పనికి.." అంటూ ఆగిపోయాడు. జోసఫ్..

"నేను వొప్పుకుంటున్నా" నిర్ణయాన్ని చెప్పాడు శివ రాం. విన్న వెంటనే ఊపిరితీసుకుంటూ గబగబా చెప్పాడు జోసఫ్. "థాంక్ యూ ఫ్రెండ్.. సో రేపట్నుంచి అరిహంత్ ఎపార్ట్‌మెంట్ సిక్స్ ఫ్లోర్‌లో ఎదురెదురుగా గల ఫ్లాట్స్ ఎవరివి వాళ్ళవే. ఆస్తుల్లో ఎలాంటి మార్పు వుండదు. కానీ మార్పల్లా మన భార్యల్లోనే. నా వైఫ్ సంధ్య నీయింట్లో, నీ వైఫ్ స్టెల్లా నాయింట్లో..ఇది ఫైనల్ డెసిషన్"

"అలాగే కానీ ఈ సంగతి వాళ్ళకెలా చెప్పటం?" సందేహంగా అడిగాడు శివరాం.

"డోన్ట్‌వర్రీ రాం అక్కడ వాళ్ళూ ఇదే విషయం గురించి మాట్లాడుకుంటున్నారు" తన పని అయిపోయినట్లు రిలాక్స్‌డ్‌గా వెనక్కి వాలి నవ్వుతూ చెప్పాడు జోసఫ్.

* * *

"సన్‌ద్యా వాటీజ్ యువర్ వొపీనియన్?" అడిగింది స్టెల్లా.

సంధ్య ఆలోచిస్తోంది..

వొక్కసారి గతమంతా మనసులో మెదిలింది.

తను కాలనీలో వుంటున్నప్పుడు ఎదురు క్వార్టర్‌లో జోసఫ్ కిటికీల్లోంచి, కర్టెన్ల సందుల్లోంచి తనని దొంగచాటుగా చూస్తున్నట్టు తాను మొదటిసారిగా పసికట్టినప్పుడు గుండె జిల్లుమన్న అనుభూతి తలచుకుంటే కళ్ళుమూసుకుంటే తప్ప బావుండదు.

అతని చూపులు మాటలు కొత్తగా వింతగా గమ్మత్తుగా అనిపించేవి. పులకింతలు పుట్టించేవి.

ఆ తర్వాత.

అతనితో తిరగని చోటు లేదు. గోల్కొండ ఫోర్ట్ ఎక్కింది సిన్మాలకూ తిరిగింది. ఏనాడూ అసభ్యంగా ప్రవర్తించలేదు.

ట్రయినింగ్ కోసం అతను గోవాకెళ్ళేటప్పుడు తన అనుమతితో భయంభయంగా పెదవులపై పెట్టుకున్న ముద్దు ఎంత తీయని గుర్తు..

ఆ రెండేళ్ళలో అతను రాసిన తొమ్మిదొందల అరవై మూడు వుత్తరాలు తన దగ్గర్నే వున్నాయి.

అతనే స్మరణ.

అతనే ధ్యానం..జీవం.

అతను లేనిదే తాను లేనన్న భావం నుంచి అతని శరీరంలో తాను కలిసి పోవాలన్న తపన వరకూ పెరిగిన ప్రేమ.

తను బ్రాహ్మిన్..నియమనిష్టలు పరువు ప్రతిష్టలు గల కుటుంబం..

అతను క్రిస్టియన్?!

అవన్నీ అప్పుడు చాలా సిల్లీగా అనిపించాయి..

ఇంట్లో వాళ్ళకు తెలీకుండా వచ్చేసింది.

సంతోషాన్ని పట్టలేక పోయాడు జోసఫ్.

ఆ క్షణంలో అతని కళ్ళలో వెలిగిన వెలుగు తానెలా మరచిపోగలదు?..

బలమైన బాహువుల్లో తనని ఇముడ్చుకున్నప్పుడు 'ఇంతకన్నా ఇంకేం కావాలి' అన్న తృప్తి..

తర్వాత ఫస్ట్‌నైట్..స్వీట్‌నథింగ్స్.

కానీ

కలిసి జీవిస్తున్నప్పుడే అతనిలో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

తనకిష్టంలేదని తెల్సినా డ్రింక్ చేస్తాడు.

ఇంట్లో నాన్‌వెజ్ డిషెస్ చేయాలంటాడు.

అతనికి చేపలకూరంటే యిష్టం.

**స్టెల్లా చాలా అందగత్తె. పల్చటి నైటీ వేసుకొని రాక్‌న్‌రోల్, పాప్ మ్యూజిక్ వింటూ ట్విస్ట్ చేస్తుంటే అరికాలి మంట నెత్తికెక్కేది. ఆ అమాయకమైన మొము చూడంగానే ఆమెనేమీ అనబుద్ధి అయ్యేది కాదు.**

పదేపదే అదే కావాలంటాడు.

తనని కూడా తినమని సంపోలు

బైట ఆడవాళ్ళతో సంబంధం లేదు కానీ పనుపుగా తిరుగుతాడు.

ఆస్తిని సంపాదించాడే గానీ అనుబంధాన్ని పెంచలేకపోయాడు.

తనకి పిల్లలు అంటే యిష్టం.

"అబ్బా అప్పుడేనా. ప్లీజ్ యింకా రెండేళ్ళు.

నిన్ను పూర్తిగా చూడనైనా లేదు. అప్పుడే పిల్లలా"

మత్తుగా వళ్ళోచేరిపోయి మాయమాటలతో కప్పిపుచ్చేవాడు.

అతనిధోరణి అర్థంకాలేదు.

అతనిమీద కోపం, విసుగా రానురాను ఎక్కువై పోయాయి.


ఇంటి బాధ్యతలేదు.

ఇల్లాలి మీద ధ్యాసలేదు.

పిల్లలంటే యిష్టం లేదు.

మరి పెళ్ళెందుకు చేసుకున్నట్టు?

జీవిత భాగస్వామిని ఎన్నుకోవటంలో తను తొందర పడింది.



ప్రేమ పేరుతో అతని ఆకర్షణకులోనై మోసపోయింది.

మొదటిసారిగా ఆమెకి ఏడ్పొచ్చింది.

తన ఎదురు ఫ్లాట్‌లో వుంటున్న శివరాం పరిస్థితి అలాగే వుంది.

చదువుకోసం లండన్ వెళ్ళినప్పుడు స్టెల్లాతో పరిచయమైంది. ఆమెని ప్రేమించి పెళ్ళిచేసుకొని ఇండియాకొచ్చేసాడు.

సంగతి తెల్సిన తల్లిదండ్రులు, అక్కచెల్లెళ్ళు తిట్టి దుమ్మెత్తిపోశారు.

అదంతా నవ్వుగా అన్పించింది అతనికి.

'వాళ్ళంతా లేకపోయినా తనకు స్టెల్లా వుందిచాలు' అనుకున్నాడు.

'తన ప్రాణంలో ప్రాణం స్టెల్లా' మురిపెంగా అనుకున్నాడు.

కానీ స్టెల్లా!?

స్టెల్లా తనని అర్థం చేసుకోలేదు.

శివరాంకి హిందూ సంప్రదాయాలు అంటే యిష్టం. పెళ్ళి తర్వాత ఆమెకి అన్నీ నేర్పి తన అభిరుచికి తగ్గట్టు మార్చుకోవాలనుకున్నాడు.

కానీ స్టెల్లా వొప్పుకోలేదు.

అవన్నీ బోర్ అని కొట్టి పారేసేది.

అన్నం..ఆవకాయ..ముద్దపప్పు, వల్ల మిరపకాయలు, ఎర్ర పెసరప్పడాలు, కందిపొడి, నెయ్యి, పెరుగు, ఇవంటే అతనికి యిష్టం. భార్యతో చేయించుకు తినాలని ఆశపడేవాడు.

కారట్, బీట్‌రూట్, కాప్సికమ్, క్యాబేజ్, కాలీఫ్లవర్, పచ్చిటమోటా, బొంబాయి శనగలతోహాఫ్ బాయిల్డ్ కూరలు చేసేది. ఎగ్‌క్రరీ, ఫిష్ డిషెస్‌తో బాటు మటన్, చికెన్ కూడా! బ్రెడ్ స్లైయిసెస్‌తో ఇవన్నీ అతనూ తినేవాడు. కానీ యిష్టంగా కాదు. ఎన్నోసార్లు చెప్పాడు తన యిష్టాలు కోర్కెలు ఊహూ ఆమె పట్టించుకోలేదు.

పిల్లల్ని కంటే అందం పోతుందని చెప్పేది. లేడీస్ డ్రింక్ ఆమెకి అలవాటు.

విదేశాల్లో వున్నా అతను ఏనాడు డ్రింక్ చేయలేదు. మత్తుపానీయాలు తాత్కాలిక మానసికానందానికే అని అతని అభిప్రాయం.

స్టెల్లా చాలా అందగత్తె.

పల్చటి నైటీ వేసుకొని రాక్‌న్ రోల్, పాప్ మ్యూజిక్ వింటూ ట్విస్ట్ చేస్తుంటే అరికాలిమంట నెత్తికెక్కేది.

తన్మయత్వంలో కళ్ళు మూసుకొని, హాయిగా నవ్వుకుంటూ ట్విస్ట్ చేస్తున్నప్పటి ఆ అమాయకమైన మోము చూడంగానే ఆమెనేమీ అనబుద్ధి అయ్యేది కాదు.

ఉదయం ఎనిమిది దాటితేనేగానీ నిద్ర లేవదు. తనే బ్లాక్ కాఫ్ చేసి యివ్వాలి.

"థాంక్ యూ డార్లింగ్" అంటూ అతని వీపుని ఆనుకుని కూర్చుంటూ మెల్లగా సిప్ చేస్తూ కూర్చునేది.

ఆమె ప్రవర్తనతో విసిగిపోయాడు శివరాం.

స్టెల్లా వైఫ్‌లా ఎప్పుడూ ప్రవర్తించలేదు.

భర్త మీద గౌరవం, మర్యాదగానే, భర్త మాటంటే లక్ష్యం గానీ ఏమి లేవు.

అతనికనుగుణంగా నడుచుకుందామన్న ధ్యాసే లేదు. తనకు వ్యతిరేకంగా ప్రవర్తించే భార్యతో ఏ భర్తా కలిసి బ్రతకాలని కోరుకోడు.

సంధ్యాశివరాం కలసి ఎన్నోసార్లు ఇదే విషయం గురించి చర్చించుకున్నారు.

తామిద్దరి పరిస్థితి వొకలానే వుంది.

జోసఫ్ స్టెల్లా కలిసి మనసు విప్పి మాట్లాడుకున్నారు.

తామిద్దరి అభిరుచులూ అభిప్రాయాలు వొకటే.

ఆ నలుగురూ కల్సినప్పుడు సరదాకే వోసారి అనుకున్నారు ఎక్స్‌చేంజ్ మారేజ్ సిస్టం గురించి

కొన్ని రోజుల తర్వాత సీరియస్‌గా ఆలోచించి వొక స్థిర నిర్ణయానికి వచ్చేశారు.

తెలీని వయసులో తప్పు అంచనాలతో ప్రేమ పేరుతో తప్పటడుగు వేసామనీ, తిరిగి సరిదిద్దుకోవటంలో తప్పేమీ లేదని నిర్ధారించుకున్నారు.

ఇక్కడ సెక్స్‌కు ఇంపార్టెన్స్ ఇవ్వలేదు.

తమ భార్యలకు సిన్సియారిటీ చాలనుకున్నారు.

తమపై భర్తకు అనురాగం ఆప్యాయత చాలనుకున్నారు వాళ్ళు.

సంధ్య స్టెల్లా వైపు చూసింది.

సాడ్ ఫీలింగ్స్ ఆమెలో.

ఆమెక్కూడా గతమంతా జ్ఞాపకం వచ్చిందేమో! అనుకుంది సంధ్య.

"స్టెల్లా" మెల్లగా పిలిచింది.

"ఊఁ"

"రేపు ఉదయం అయిదింటికల్లా నువ్వు నా ఫ్లాట్‌కి వచ్చేయ్. నేను శివరాం దగ్గర కెళ్ళిపోతా" చెప్పింది సంధ్య.

ఓ.కె. విష్‌యూ హాపీ మారీడ్ లైఫ్" ముభావంగా చెప్పింది స్టెల్లా.

ఒక క్షణం తర్వాత చెప్పింది సంధ్య.

"థాంక్‌యూ అండ్ సేమ్ టూయూ"

*　　*　　*

ఆ మర్నాడు.

అలవాటుగా లేచి కాఫీ పెట్టుకోవడం కోసం కిచెన్‌లో అడుగువేయబోతున్న శివరాంకి నిద్ర మత్తంతా ఎగిరిపోయింది.

ఎదురుగా సంధ్య.

ఫిల్టర్‌లో కాఫీ పొడివేస్తోంది. అలికిడికి వెనక్కి తిరిగి చూసింది.

"గుడ్‌మార్నింగ్" నిండునవ్వుతో చెప్పింది. శివరాం ఆమెనే చూస్తున్నాడు.

తలంటుకున్న కురులు పసుపురాసుకున్న మోముపై దిద్దుకున్న ఎర్రటి కుంకుమ బొట్టు మెళ్ళో నల్లపూసలు చేతికి బంగారు గాజులు అందమైన పాదాలకి సన్నటి తీగలా గజ్జెలపట్టెలు.

ఆర్గండీ జరీ చీర పైకి దోపి పనిలో నిమగ్నమైంది.

ఇల్లాలంటే ఇలా వుండాలి.

శివరాంకి సంతోషంగా వుంది.

ఆనందంతో గుండె నిండి పోయింది.

'తను తీసుకున్న నిర్ణయం సరైనదే' పొంగిపోయాడు.

"బ్రష్ చేసుకురండి కలిసి కాఫీ తాగుదాం" చెప్పింది.

"అండి' అన్న పిలుపు ఎంతో హాయిగా వుంది.

"మీరు" అన్న సంబోధన అతనికి గర్వాన్ని యిచ్చింది.

సంధ్యా వంక తదేకంగా చూస్తూ చెప్పాడు. కాఫీ సిప్ చేస్తూ సంధ్యా రియల్లీ ఐ లైక్‌యూ"

ఖాళీ కప్పులని తీసుకొని లోపలకెళ్ళిపోయింది.

బారెడు పొద్దెక్కేవరకు ముసుగుతన్ని పడుకొని గారాలుపోతూ బ్రతిమాలించుకుంటూ నిద్రలేచే స్టెల్లా జ్ఞాపకం రాగానే అతని మనసు నీరుగారిపోయింది.

ఏదో తెలీని వెలితిగా వుంది.

*　　*　　*

"వుయార్ లివింగ్ ఇన్ అవర్ వోన్ టైమ్స్" విన్పిస్తున్న పాటకు కళ్ళువిప్పి చూసాడు జోసఫ్.






వృత్తిధర్మం

"మన కొత్త మంత్రిగారికి శంకుస్థాపనలు చెయ్యడం అంటే అంత మోజు ఎందుకనో?" అడిగాడు హరి, గిరిని.

"ఆ ఏముంది! మంత్రికాక ముందు ఆయన తాపీ పని చేసేవాడు!!" చెప్పాడు గిరి.

—కొమ్మినేని (గుంటూరు)



## తిక్క

"నాకు తిక్క రేగిందంటేనా..." అన్నాడు అప్పారావు.

"ఏం చేస్తారు?" ప్రశ్నించింది ఆండాళు.

"పప్పులో ఉప్పు ఎక్కువేస్తా!" చెప్పాడు అప్పారావు.

—కొమ్మినేని (గుంటూరు)

"గుడ్ మార్నింగ్ జోసఫ్"

"మార్నింగ్ మార్నింగ్" స్టెల్లాని చూస్తూ లేచి కూర్చున్నాడు. అర్థంకాగానే మత్తంతా దిగిపోయింది.

సంధ్య పేరుతో పిలిచేదికాదు.

స్టెల్లా పేరుతో పిలుస్తుంటే బావుంది. కానీ ఆ పిలుపు సంధ్యదైతే ఇంకా బావుండేది అన్పించింది.

* * *

పదింటికల్లా డైనింగ్ టేబుల్ దగ్గర సంధ్య చేసిన వంటలు తింటుంటే శివరాం ప్రాణం లేచొచ్చింది.

దగ్గర కూర్చుని ఆమె కొసరికొసరి వడ్డిస్తూంటే తల్లి జ్ఞాపకమొచ్చింది. ఆమెలో తల్లి కన్పించింది. సంధ్య రెండు చేతుల్లో ముఖం దాచుకున్నాడు.

"సంధ్యా ఐ లైక్ యూ సోమచ్" చెప్పాడు.

సంధ్య చూస్తూండి పోయింది.

* * *

"బై డాళింగ్" ఆఫీసుకెళ్తూ చెప్పాడు జోసఫ్.

"డియర్ ఇర్వింగ్ వాలిస్ నావెల్స్ కావాలి" చెప్పింది.

"ష్యూర్."

"ఓకె బై" చెప్పింది నవ్వుతూ స్టెల్లా.

* * *

జోసఫ్‌కి కలవరంగా వుంది.
పదే పదే సంధ్యే జ్ఞాపకం వస్తోంది
శివరాం ఆమెని ఏం చేసి వుంటాడు?
కనీసం తాకకుండానైనా ఎలా వుండగలడు?
మెదడులో పురుగు తొల్చేస్తోంది.
సీట్‌లో కూర్చోబుద్ధి కాలేదు.
అదే పరిస్థితిలోవున్నాడు శివరాం కూడా
ఆఫీస్ కాబిన్‌లో అటూయిటూ పచార్లు చేస్తున్నాడు.
స్టెల్లా వొట్టి పిచ్చిది.
చాలా అమాయకురాలు.

తను కాంప్ కెళ్ళాల్సి వస్తే తనవెంటే వచ్చేది. అనుమానంతో కాదు. తనులేకపోతే పిచ్చెక్కిపోతుందని చెప్పేది. అటువంటి స్టెల్లా ప్రొద్దుట్నుంచి తనని చూడకుండా ఎలా వుంది?

* * *

సాయంత్రం యిళ్ళకు చేరుకున్నారు?

వొకరికొకరు ఎదురైతామేమోనన్న భయం తెలీని మొమాటం చెప్పలేనంత ఇబ్బందిగా వుంది.

అప్పుడన్పించింది ఆ మగవాళ్ళిద్దరికి తాము చేసుకున్న నిర్ణయంలో పెద్దలోపమేదో వుందని.

* * *

రాత్రి డిన్నరయిపోయింది.

కొత్త జంటల మధ్య నిశ్శబ్దం భయంగా అన్పించినప్పుడల్లా అనవసరంగా మాట్లాడుకోవటం అవి ఎలా పొడిగించాలో తెలియక అసంపూర్తిగా వదిలేయటం.

అర్థరాత్రి కావస్తోంది.

'యూ ఫోం' బెడ్ మీద అటూయిటూ మెదుల్తున్నాడు శివరాం.

సంధ్యను కౌగలించుకోవాలని గానీ, ముద్దెట్టుకుని ఇంకేదో చేయాలని అతనికి అన్పించటమే లేదు.

సంధ్య కళ్ళు మూసుకొని అటువైపు తిరిగి పడుకుంది.

ఆమెకిదంతా చిందరవందరగా వుంది.

అక్కడ జోసఫ్, స్టెల్లా పరిస్థితి అలాగే వుంది. స్టెల్లాకు వొక్కసారిగా ఏడ్పు వచ్చింది.

అప్పటి వరకూ ఆపుకున్న దుఃఖం కట్టలు త్రెంచుకుంది.

జోసఫ్ కంగారు పడ్డాడు

"జోసఫ్" అతన్ని పట్టుకుని ఏడుస్తోంది.

"స్టెల్లా వాట్ హాపెండ్?" అడిగాడు

జోసఫ్ ఐ లైక్‌యూ వోన్లీ బట్ బట్ ఐ డోంట్ లవ్‌యూ"

"ఐటూ స్టెల్లా ఐ లవ్ మై సంధ్యా వోన్లీ" స్టెల్లా తల నిమురుతూ చెప్పాడు.

* * *

రాత్రి వొంటి గంట.

బజర్ మోతకు వెళ్ళి తలుపు తెరిచాడు శివరాం.

ఎదురుగా స్టెల్లా ఆ వెనుక జోసఫ్.

స్టెల్లా కళ్ళు ఎర్రగా ఉబ్బివున్నాయి.

"స్టెల్లా" శివరాం ప్రాణంలేచొచ్చింది.

"రాం.." ఓ క్షణంలో అతన్ని కరుచుకుపోయింది. ఆమె చేతులు అతన్ని నిలువెల్లా ప్రేమగా స్పర్శిస్తున్నాయి.

"రాం నువ్వు లేకపోతే నే చచ్చిపోతా"

వెక్కిళ్ళ మధ్య కీచుగొంతుతో చెప్పింది.

"నేనూ అంతే స్టెల్లా" కనుబొమల మధ్య ముద్దెట్టుకుంటూ చెప్పాడు.

మెల్లగా బైటకు అడుగులేసుకుంటూ తమ ఫ్లాట్‌వైపుకి వెళ్ళిపోయింది సంధ్య. ఆ వెనకే వెళ్తున్న జోసఫ్ అనుకున్నాడు సంధ్యను గుండెల్లో దాచుకోవాలని.

* * *

మర్నాటి సాయంత్రం

ఆ నల్గురూ వో ఫైవ్‌స్టార్ హోటల్లో ఆనందంతో కబుర్లు చెప్పుకుంటున్నారు.

"ప్రేమ గురించి మన అంచనాలు తప్పు అయ్యాయి. మనం మార్చుకోవలసింది మనుష్యులను కాదు మనసులను. వొకరికనుగుణంగా వొకరు, వొకరి అభిరుచులకు తగ్గట్టు మరొకరు మారి నడుచుకోగల్గితె ఆ లైఫే వండర్‌ఫుల్ చెప్పాడు జోసఫ్.

అందరూ జోసఫ్ వైపు చూసారు.

"ఈవెన్ ఇఫ్ మారేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్, ది మేన్ హేజ్ టుబీ రెస్పాంసబుల్ ఫర్ ది మెయిన్‌టనెన్స్ అన్న కొటేషన్ మన విషయంలో నిజమైంది, ఔనుకదూ?"

ఔనన్నట్టు అందరూ తలలూపారు.

ఆ తర్వాత ఎవరికి వారే మనసులో అనుకున్నారు.

'లవ్ ఈజ్ నాటెటాల్ బ్లయిండ్' అని. *

